www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -207 బుధవారం 9 అక్టోబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545



# చెరొకటి

## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్...

## జమ్మూ కశ్మీర్ లో ఎన్సీ-కాంగ్రెస్ కూటమి విజయం

ముగిసిన రెండు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు
హర్యానాలో వరుసగా మూడోసారి బీజేపీ
జమ్మూ కశ్మీర్ లో బీజేపీకి ఆశాభంగం

| జమ్మూ కశ్మీర్ (90సీట్లు) | మేజిక్ ఫిగర్ (46) |
|---|---|
| పార్టీ పేరు | సీట్లు |
| జెకెఎన్‌సి | 42 |
| బిజెపి | 29 |
| కాంగ్రెస్ | 06 |
| పిడిపి | 03 |
| సిపిఎం | 01 |
| ఆప్ | 01 |
| జెపిసి | 01 |
| ఇతరులు | 07 |



| హర్యానా(90) | మేజిక్ ఫిగర్ (46) |
|---|---|
| పార్టీ పేరు | సీట్లు |
| బిజెపి | 48 |
| కాంగ్రెస్ | 37 |
| ఐఎన్ఎల్‌డి | 02 |
| ఆప్ | 0 |
| ఇతరులు | 03 |



ఢిల్లీ అక్టోబర్ 8(ప్రజావినికిడి:
హర్యానా, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయింది. హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించగా... జమ్మూ కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి గెలుపొందింది. హర్యానాలో ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ కు అనుకూలంగా రాగా... నేడు ఓట్ల లెక్కింపు ట్రెండ్స్ పూర్తి విరుద్ధంగా వచ్చాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తల్లకిందులు చేస్తూ బీజేపీ వరుసగా మూడోసారి హర్యానా పీఠం చేజిక్కించుకుంది. మొత్తం 90 స్థానాలకు గాను కమలం 48 స్థానాల్లో వికసించింది. మిగతాది 2లో...

## ఎస్సీ వర్గీకరణ కోసం

# ఏకసభ్య కమిషన్

సమావేశమైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం
ఏక సభ్య కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర్ణయం



హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి:
ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటైన తెలంగాణ క్యాబినెట్ సబ్ కమిటీ తాజాగా ప్రభుత్వానికి కీలక సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఎస్సీ రిజర్వ్‌డ్ కులాలను వర్గీకరించడంపై అధ్యయనం చేసేందుకు ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ కు సూచించనుంది.
రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నేడు క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఈ సబ్ కమిటీ ఇప్పటికే మూడు పర్యాయాలు సమావేశమైంది. 2011 జన గణన డేటాను ఉపయోగించుకుని ఎస్సీ వర్గీకరణ చేయాలని ఈ సబ్ కమిటీ తీర్మానించింది. ఈ క్రమంలో, సుప్రీంకోర్టు లేదా, హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఏక సభ్య జ్యుడిషియల్ కమిషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించాలని నేటి సమావేశంలో ఈ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎస్సీ కులాల్లో అంతర్గతంగా వెనుకబడి ఉన్న కులాలు ఏవో గుర్తించేందుకు ఈ కమిషన్ తో అధ్యయనం చేయించాలని భావిస్తోంది.

## మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సులు

**కసరత్తు ముమ్మరం చేసిన ప్రభుత్వం**
**మంత్రుల ఆద్వర్యంలో కీలక చర్చలు**
**డిపిఆర్ సిద్ధం చేయాలని ఆదేశాలు**



హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి:
మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలు ఇప్పించి వారి ద్వారా బస్సులను ఆర్‌టిసికి అద్దెకు ఇచ్చేలా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పిస్తూ వారి ద్వారా కొనుగోలు చేసిన బస్సులను హైర్ చేసుకోవాలని ఆర్‌టిసి నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించింది. మిగతా 2లో.

## ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

**సిఎం చేతుల మీదుగా నేడు పట్టాల పంపిణీ**




హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి:
ఎల్బీ స్టేడియంలో బుధవారం డీఎస్సీ కొలువుల పండగ జరగనుంది. డిఎస్సీ అర్హ పొందిన వారికి సీఎం రేవంత్ రెడ్డి నియాక పత్రాలు అందచేయనున్నారు. ఎంపికైన అభ్యర్థులకి డీఎస్సీ ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఈ కారణంగా.. ఎల్బీ స్టేడియం వైపుగా వచ్చే వారికి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్ నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వచ్చే ట్రాఫిక్‌ని ఏఆర్ వద్ద డైవర్ట్ చేసి నాంపల్లి రైల్వే స్టేషన్ వైపు మళ్ళించనున్నారు. బషీర్‌బాగ్ నుంచి ఏఆర్ జంక్షన్ వైపు వచ్చే ట్రాఫిక్‌ని పెట్రోల్ బంక్, బీజేఆర్ విగ్రహం వద్ద , అబిడ్స్, నాంపల్లి స్టేషన్ రోడ్డు వైపు డైవర్ట్ చేయనున్నారు. రవీంద్ర భారతి నుంచి బీజేఆర్ విగ్రహం వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను ఏఆర్ వద్ద మళ్లించనున్నట్లు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ వెల్లడించింది. ఎల్బీ స్టేడియం వైపు వెళ్లే నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు. మిగతా 2లో.

## ఏడు గ్యారెంటీల కాంగ్రెస్ గారడీని హరియానా ప్రజలు తిరస్కరించారు

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



2లో.

# విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి త్వరలో భారీ నోటిఫికేషన్

మెరుగైన విద్యుత్తు కోసం
సంస్కరణలు శాఖలో
సమస్యలుంటే 1912కు ఫోన్ చేయండి
పేద విద్యార్థుల కోసం
సమీకృత గురుకులాలు: భట్టి



## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి: డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉద్యోగ సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలలో సి.ఎస్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి వాణి ప్రసాద్ ఉద్యోగస్తులతో కలసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను సచివాలయ ప్రాంగణంలో నిర్వహించడం పట్ల సి.ఎస్ ఆనందం వ్యక్త పరిచారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి త్వరలో భారీ నోటిఫికేషన్

## మెరుగైన విద్యుత్తు కోసం సంస్కరణలు  శాఖలో సమస్యలుంటే 1912కు ఫోన్ చేయండి

## పేద విద్యార్థుల కోసం సమీకృత గురుకులాలు: భట్టి విక్రమార్క

ఖమ్మం, అక్టోబర్ 8ప్రజావినికిడి:
రాష్ట్రంలో విద్యుత్తు శాఖలో ఖాళీలను గుర్తించామని, త్వరలో ఆయా పోస్టుల భర్తీకి భారీ నోటిఫికేషన్ ఇస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఖమ్మం కలెక్టరేట్‌లో మంగళవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్‌శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్తు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించామని చెప్పారు. మెరుగైన విద్యుత్తును అందించేందుకు, విద్యుత్తు ఉత్పత్తిని పెంచేందుకు అనేక సంస్కరణలు చేపట్టబోతున్నామన్నారు. అందులో భాగంగా శాఖలో ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేయబోతున్నామని పేర్కొన్నారు. విద్యుత్తు శాఖలో ఎక్కడైనా సమస్యలు ఉన్నా, ఎవరైనా డబ్బులు అడిగినా 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసిన ప్రతి ఒక్కరి వివరాలు తీసుకుని పర్యవేక్షణ చేస్తామన్నారు. వరదల సమయంలో విద్యుత్తు అధికారులు, సిబ్బంది కష్టపడి



పనిచేశారని ప్రశంసించారు. రాష్ట్రంలో విద్యుత్తు శాఖ అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు వృత్తిపరంగా మెళవకులు నేర్పేందుకు ఒక కాలేజీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తోందన్నారు. థర్మల్ పవర్‌తో పాటు సౌర, జల విద్యుత్, పవన విద్యుత్.. మొత్తం 20వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యనందించేందుకు అంతర్జాతీయ సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈనెల 11న పలుచోట్ల వీటికి శంకుస్థాపన చేయబోతున్నామని వెల్లడించారు.
బాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకే మూసీ నదిని ప్రక్షాళన చేయాలని సంకల్పించామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇది చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మూసీని అభివృద్ధి చేస్తామని బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలతో కాలం గడిపిందని విమర్శించారు. మూసీలోని మురికిని వేరు చేసి మంచినీటిని ప్రవహింపచేస్తే హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నదికి పక్కన దుర్వాసనలో జీవిస్తున్న వారికి మెరుగైన పునరావాసం అందిస్తామని చెప్పారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మూసీ అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వాలి తప్ప విమర్శలు చేయడం సరికాదని అన్నారు.

# 10న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ భారీగగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం

## ఫైర్ వర్క్స్, లేజర్‌షోలతో ఆకట్టుకునేలా ఏర్పాట్లు

## అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్ అక్టోబర్ 8ప్రజావినికిడి:
హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై దాదాపు పదివేల మంది మహిళలతో ఈనెల 10 వతేదీన సద్దుల బతుకమ్మ ఉత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలియచేశారు. 10వ తేదీన నిర్వహించే సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్ల పై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్. మాట్లాడుతూ, 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగాగల అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్ బండ్ పైకి చేరుకుంటారని, వీరితోపాటు వందలాది మంది కళాకారులు తమ కళారూపాలతో ర్యాలీగా వస్తారని వివరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే వేదిక వద్ద జరిగే ఈ బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సందర్భంగా, బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ లనుండి ప్రత్యేకంగా ఫైర్ వర్క్స్,



లేజర్ షో ల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.
ఈ బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకొని పండగ శోభ వచ్చేలా నగరంలోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడమే కాకుండా పలు జంక్షన్ల కేంద్రాల వద్ద విధ్యుత్ దీపాలతో అలంకరించినట్టు తెలిపారు. నగరంలోని అన్ని ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్యాంక్ బండ్ పై బతుకమ్మ ఆడేందుకు సమీపంలోని వాడలు, కాలనీలు, బస్తీల నుండి పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశమున్నందున వారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా, ట్యాంక్ బండ్ చిల్డన్స్ పార్క్ లోఉన్న బతుకమ్మ ఘాట్ తోపాటు నె÷-లకెస్ రోడ్డులో బతుకమ్మ ల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాటు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ అధికారులను కోరారు. సాయంత్రం 5 .30 నుండి 7 .30 గంటల మధ్య ట్యాంకు బండ్ పై బతుకమ్మ ఉత్సవాలు జరుగుతున్నందున ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్, కనీస సౌకర్యాల ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. అమరవీరుల స్మారక కేంద్రం నుండి ట్యాంక్ బండ్ వరకు ప్రత్యేకంగా బారికేడింగ్, లైటింగ్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలని సి.ఎస్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు వాణి ప్రసాద్, దాన కిషోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వీ ఆనంద్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, జీహెచ్ఎంసీ కమీషనర్ ఆమ్రపాలి కాటా, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏడు గ్యారెంటీల కాంగ్రెస్ గారడీని హరియానా ప్రజలు తిరస్కరించారు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ అక్టోబర్ 8ప్రజావినికిడి:
కర్ణాటకలో ఐదు గ్యారంటీలు, తెలంగాణలో ఆరు గ్యారంటీలు అంటూ అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్, ఏడు గ్యారెంటీల పేరిట మభ్యపెట్టాలని చూసినప్పటికీ హర్యానా ప్రజలు ఆ పార్టీకి చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. హామీల అమలులో కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేస్తున్న మోసాన్ని దేశం మొత్తం గమనిస్తోందని చెప్పడానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని పేర్కొన్నారు. అబద్ధపు హామీలతో అధికారం సాధించి ఆ తరువాత ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని తాము మొదటి నుంచి చెబుతూనే ఉన్నామని గుర్తు చేశారు.
ఒక్కో రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఒక్కో గ్యారెంటీ పెంచుకుంటూ గారడీ చేద్దామని చూసి.. కాంగ్రెస్ బొక్కబోర్లా పడిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు చిత్తుకాగితంతో సమానంగా మారిపోయిందని మండిపడ్డారు. ఏడు గ్యారంటీలు అంటూ తమ మోసాన్ని విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. హర్యానా ప్రజలిచ్చిన తీర్పుతో గ్యారంటీలకు ఇక వారెంటీ లేదన్నది స్పష్టంగా తేలిపోయిందని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక ప్రజలకు కాంగ్రెస్ గ్యారంటీల డొల్లతనం పూర్తిగా అర్థమైపోయిందని స్పష్టం చేశారు. అటు హిమాచల్ ప్రదేశ్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేసిందని, ఆయా రాష్ట్రాల్లో పాలనాపరమైన వైఫల్యాలు కాంగ్రెస్ ఓటమికి కారణమని వెల్లడించారు. సోషల్ మీడియా విస్తృతి రోజురోజుకూ పెరిగిపోతున్న ఈ రోజుల్లో రాష్ట్రాలు వేరైనా ప్రజల నుంచి వాస్తవాలు దాచడం సాధ్యం కాదని స్పష్టంచేశారు.
భవిష్యత్తు ప్రాంతీయ పార్టీలదే : కాంగ్రెస్‌తో హోరాహోరీ ఉన్న రాష్ట్రాల్లోనే బిజెపి గెలుస్తోందని, ఆ పార్టీ ఓటమికి రాహుల్ గాంధీ బలహీనమైన నాయకత్వం కూడా ఓ ప్రధాన కారణమని కెటిఆర్ పేర్కొన్నారు. బిజెపిని ఢీకొని నిలువరించే శక్తి కేవలం ప్రాంతీయ పార్టీలకు మాత్రమే ఉన్నదనే విషయం ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలను చూస్తే అర్థమైపోతుందని అన్నారు. మహారాష్ట్ర, జార?ండ్, ఢిల్లీ ఫలితాలు కూడా రెండు జాతీయ పార్టీలకు ఏమాత్రం ఆశాజనకంగా ఉండవని భావిస్తున్నట్లు చెప్పారు. మొత్తంగా ఈ ఫలితాలను చూస్తుంటే 2029లో జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌లకు సాధారణ మెజార్టీ సాధ్యం కాదన్నది స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. బలమైన ప్రాంతీయ పార్టీలే తదుపరి కేంద్రం ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించనున్నాయన్నారు.

హర్యానాలో కాంగ్రెస్ ఓటమితోనైనా రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలని కెటిఆర్ సూచించారు. బుల్డోజర్ రాజ్, పార్టీ ఫిరాయింపులు, రాజ్యాంగ పరిరక్షణ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామాలకు హర్యానా ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ బుల్డోజర్ రాజ్‌లు, పార్టీ ఫిరాయింపులు, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా వ్యవహారాలు నడుస్తుంటే రాహుల్ గాంధీ చూసీ చూడనట్లు వ్యవహరించిన తీరును దేశం మొత్తం గమనిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల హామీ ఇచ్చి, పది నెలలైనా ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలుచేయని కాంగ్రెస్‌కు ప్రజలు కర్రుగాల్చి వాతపెట్టడం ఖాయమని మండిపడ్డారు. తెలంగాణలో సంక్షేమ రంగాన్ని సమాధి చేసి.. పదేళ్ల ప్రగతికి పూర్తిగా పాతరేసిన కాంగ్రెస్ పార్టీని ఆ పాపం వెంటాడటం తథ్యమని కెటిఆర్ హెచ్చరించారు.

# ఎల్బీ స్టేడియంలో మెగా డిఎస్సీ వేడుక

(మొదటి పేజి తరువాయి)
అక్టోబర్ 12న దసరా పండుగ కావడంతో హైదరాబాద్ నుంచి సద్దుల బతుకమ్మ, దసరా పండుగులకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా టీజీఎస్‌ఆర్టీసీ కూడా అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 6304 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఎల్బీనగర్ ఆరాంఘర్, కూకట్ పల్లి, గచ్చిబౌలి, బోయిన్ పల్లి, జగద్గిరిగుట్ట, సుచిత్ర, ఐఎస్ సదన్, బోరబండ, శంషాబాద్‌లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. అందుకే ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది.

# చెరొకటి

(మొదటి పేజి తరువాయి)
హర్యానాలో ప్రభుత్వ ఏర్పాటు చేసేందుకు మ్యాజిక్ ఫిగర్ 46 కాగా... బీజేపీకి స్పష్టమైన ఆధిక్యం లభించింది. 37 స్థానాలకు మాత్రమే పరిమితమైన కాంగ్రెస్ మరోసారి విపక్ష హోదాతో సరిపెట్టుకుంది. ఐఎన్ఎల్ డీ 2, ఇతరులు 3 స్థానాలు దక్కించుకున్నారు. అటు, ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. మరోవైపు, జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో నెగ్గి ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం సబబేనని నిరూపించుకోవాలని భావించిన బీజేపీకి ఆశాభంగం కలిగింది. జమ్మూ కశ్మీర్ లో నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ కూటమి 48 చోట్ల నెగ్గింది. ఇందులో నేషనల్ కాన్ఫరెన్స్ 42, కాంగ్రెస్ 6 స్థానాల్లో గెలిచాయి. అయితే, బీజేపీ సొంతంగా 29 స్థానాల్లో విజయం సాధించడం గమనార్హం. పీడీపీ 3, జేపీసీ 1, సీపీఐ (ఎం) 1, ఆప్ 1, ఇతరులు 7 స్థానాలు దక్కించుకున్నారు.

# నాంపల్లి కోర్టులో నాగార్జున వాంజ్ఞూలం

## మంత్రి సురేఖపై చర్య తీసుకోవాలని వినతి

హైదరాబాద్ అక్టోబర్ 8ప్రజావినికిడి:తన కుటుంబంతో పాటు, కుమారుడు నాగచైతన్య-సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి కొండా సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారని సినీ నటుడు నాగార్జున నాంపల్లి కోర్టుకు తెలిపారు. రాజకీయ విమర్శల్లో భాగంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ నాగార్జున, నాగచైతన్య, సమంతల పేర్లను ప్రస్తావించారు. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ క్రమంలో నాగార్జున మంత్రిపై నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేశారు. ఆమె తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార వ్యాఖ్యలు చేశారని, ఆమెపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు. పిటిషన్ విచారణకు స్వీకరించిన న్యాయస్థానం తమ ఎదుట హాజరై వాంగ్మూలం ఇవ్వాల్సిందిగా నాగార్జునకు తెలిపింది. దీంతో ఆయన తన సతీమణి అమల, కుమారుడు నాగచైతన్యతో కలిసి నాంపల్లి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఎందుకు పిటిషన్ దాఖలు చేశారని నాగార్జునను న్యాయస్థానం ప్రశ్నించింది. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తమ కుటుంబ పరువు మర్యాదలకు భంగం వాటిల్లిందని ఆయన కోర్టుకు వాంగ్మూలం ఇచ్చారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారని, అన్ని టెలివిజన్ ఛానళ్లు, పత్రికల్లో ఆ వ్యాఖ్యలు వచ్చాయని తెలిపారు. అసత్య ఆరోపణలు చేసిన ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టుకు విన్నవించారు. నాగార్జున ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కోర్టు రికార్డు చేసింది.
మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ నాగార్జున నాంపల్లి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. 2017లో నా కుమారుడు నాగచైతన్య, సమంత... వివాహ బంధం ద్వారా ఒక్కటయ్యారు. వ్యక్తిగత కారణాలతో 2021లో విడిపోయి ఇద్దరూ గౌరవప్రదంగా జీవిస్తున్నారు. దశాబ్దాలుగా పేరు ప్రఖ్యాతులను కాపాడుకుంటూ వస్తున్న మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.

# మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సులు

(మొదటి పేజి తరువాయి)
మంగళవారం సచివాలయంలో రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆద్వర్యంలో రవాణా శాఖ, పిఆర్ ఆర్‌డి ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సుల కేటాయింపు విధి విధానాలపై చర్చలు జరిపారు. రవాణా శాఖ స్పెషల్ సెక్రటరి వికాస్ రాజ్, కమీషనర్ ఇలంబర్తీ, పిఆర్ ఆర్‌డి సెక్రటరి లోకేష్ కుమార్, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్, టిజిఎస్‌ఆర్‌టిసి ఉన్నతాధికారులు చర్చలు జరిపారు. మొదటి విడతలో ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో మహిళా సంఘాలకు ఆర్‌టిసి అద్దె బస్సులను కేటాయించాలని నిర్ణయించారు.సిఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లా కరీంనగర్ లను ఎంపిక చేసారు. మొదటి విడతలో 100 నుంచి 150 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు. మహిళా సంఘాలు కొనుగోలు చేసే ఆర్‌టిసి అద్దె బస్సుల నిర్వహణ బాద్యతల కోసం ప్రత్యేక వ్యవస్థ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆర్‌టిసి బస్సుల కొనుగోలుకు అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయం, నిర్వహణ ఖర్చు తదితర అంశాలన్నింటితో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

# ఎస్సీ వర్గీకరణ చేయకుండానే.. టీచర్ ఉద్యోగాలు ఎలా ఇస్తారు..?

## నేడు రాష్ట్రవ్యాప్త నిరసనలు: మంద కృష్ణ



హైదరాబాద్ అక్టోబర్ 8ప్రజావినికిడి:
ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును ముందుగా తెలంగాణలోనే అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి..వర్గీకరణ చేయకుండానే బుధవారం ఎల్బీ స్టేడియంలో 11 వేల మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు ఎలా అందజేస్తున్నారని మంద కృష్ణ మాదిగ ప్రశ్నించారు. 11 వేల పోస్టుల్లో ఎస్సీలకు 1,650 ఉద్యోగాలు రావాలని.. ఇందులో 1,100 పోస్టులు మాదిగ, మాదిగ ఉప కులాలకు రావాల్సి ఉందన్నారు.వర్గీకరణ చట్టం అమలు కాకపోవడం వల్ల మాదిగలకు కనీసం 600 పోస్టులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మంద కృష్ణ మీడియాతో మాట్లాడారు. సీఎం పదవిని కాపాడుకోవడానికి మాలలతో కుమ్మక్కై రేవంత్‌రెడ్డి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ డిజిటల్ క్రాప్ సర్వే

## తెలంగాణ లో అమలు కు ఓకే చెప్పిన ఏఈఓలు...

### తెలంగాణ ఉద్యోగుల జేఏసీచొరవ... వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు తో ఫలించిన చర్చలు ...

### నేటి నుంచే సర్వే ప్రక్రియ ప్రారంభం...



ప్రజావినికిడి,(హైదారాబాద్): అక్టోబర్ 8,
కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన డిజిటల్ క్రాప్ సర్వేను తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు ఏఈఓలు అంగీకరించారు.రేపటి నుంచే సర్వే ప్రక్రియ ప్రారంభం కానుంది. సర్వే అమలుపరిచే ప్రక్రియలో కలిగే ఇబ్బందులపై గత పది రోజుల నుండి సర్వేను చేపట్టకుండా ఏఈఓ లు నిరసన చేస్తున్న విషయం తెలిసిందే. ఇదేవిషయాన్ని తెలంగాణ వ్యవసాయ అధికారుల జేఏసీ సంఘాల నాయకులు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, నాయకుడు కె.రామకృష్ణ దృష్టికి తెచ్చారు. సమస్య పరిష్కారానికి జేఏసీ నాయకులు ప్రత్యేక చొరవ చూపారు. తెలంగాణ వ్యవసాయ అధికారుల జేఏసీ సంఘాల నాయకులతో లచ్చిరెడ్డి,రామకృష్ణ మంగళవారం ముందుగా చర్చలు జరిపారు.అనంతరం తెలంగాణ వ్యవసాయ అధికారుల జేఏసీ సంఘాల నాయకులను లచ్చిరెడ్డి,రామకృష్ణ తీసుకొని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి మరియు ఏపీసీ రఘునందన్‌రావు దగ్గరకు తీసుకెళ్లారు. సర్వేతో ఎదురయ్యే ఇబ్బందులను, ఏఈఓలు సర్వే ప్రక్రియకు ఎందుకు దూరంగా ఉంటున్నారనే విషయాలను ఈ సందర్భంగా లచ్చిరెడ్డి వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావుకు వివరించారు.
దీంతో అన్ని అంశాలపై వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు సానుకూలంగా స్పందించారు.డిపార్ట్ మెంట్ పెద్దగా తాను ఉంటానని,యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని సర్వే స్టార్ట్ చేయాలని సూచించారు.సర్వే స్టార్ట్ చేసిన తర్వాత వచ్చే ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని,తాను దగ్గరుండి ప్రతి సమస్య పరిష్కరిస్తానంటూ రఘునందన్‌రావు హామీ ఇచ్చారు.ఇదే కాకుండా ఉద్యోగ సంఘాల జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి,నాయకుడు రామకృష్ణతో ఏపీసీ రఘునందన్‌రావు ఏఈఓల సమస్యలన్నిటిని ప్రభుత్వంతో మాట్లాడి ఒప్పించి పరిష్కరిస్తానని అంటూ హామీ ఇచ్చారు.తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు సమక్షంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు హామీ ఇవ్వడంతో రేపటి నుంచి సర్వేను చేపట్టేందుకు తెలంగాణ వ్యవసాయ అధికారుల జేఏసీ నాయకులు అంగీకరించడంతో సమస్యకు పరిష్కారం లభించింది.రేపటి నుంచి డిజిటల్ క్రాప్ సర్వేను చేపట్టాలని ఏఈఓలకు తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ అధికారుల జేఏసీ సంఘాల నాయకులు తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ నేతలు వైద్యనాథం, శశిధర్‌రెడ్డి,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విస్తరాణాధికారుల సంఘం నాయకుడు వై.శ్రావణ్‌కుమార్, తెలంగాణ వ్యవసాయ వ్యవసాయ విస్తరాణాధికారుల సంఘం నాయకుడు సురేష్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అంబర్ పేట్ డివిజన్ లో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పిన మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్న అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ బాపు నగర్ లో,ప్రేమ్ నగర్ లో అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంబర్ పెట్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,మండపాల నిర్వాహకులు మహేష్ గంగ పుత్ర,గణేష్, వేణు ముదిరాజ్, రాములు,యాదగిరి, సాయి,స్థానిక బస్తి ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సాయి హిల్స్ లో అన్నదాన అన్న ప్రసాద మహోత్సవం..






ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలో ని మహాదేవపూర్ లోని శ్రీ సాయి హిల్స్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదం కార్యక్రమం ను ఘనంగానిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులుప్రతేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలనికోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏ వెంకటేష్,జి సంతోష్,వి మురళి,బి రాజు,పి మురళి కృష్ణ,వి వీరన్, కె నిరంజన్,గరదాసు అనిల్ కుమార్,కిరణ్ కుమార్,మొగిలి,శివ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల ఎంపీ కెవిఆర్, శ్రీరాములు అందెల..

### బిజెపి సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ మరింత బలపడుతుంది: చేవెళ్ల ఎంపీ కెవిఆర్..





ప్రజావినికిడి,(మహేశ్వరం):
మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ, బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ,బిజెపి సభ్యత్వ నమోదు ద్వారా పార్టీ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు మరింత బలంగా అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్,మాజీ జెడ్పిటిసి సభ్యులు అల్లే పద్మమ్మ శంకర్, అల్లంపల్లి మల్లేష్ కాకి పరమేష్,రాజు నాయక్,భాస్కర్, నరేష్, జంగయ్య, ప్రకాష్,నగేష్, నాగరాజ్,చింటూ, గణేష్,విజయ్, ఉమేష్,రాఘవేందర్, యాదయ్య,బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు...




ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని రవి నారాయణ రెడ్డి కాలనీ వాసుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖబీసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు తదితరాలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలలో వెల్లివిరిసిన మత సామరస్యం...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ మండలం లోనే మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే కాలనీల్లో... గాజులరామారం లోని "ఉషోదయ కాలనీ " ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుంది. ప్రస్తుతం కాలనీ కమ్యూనిటీ హాల్లో... బతుకమ్మ మరియు శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను, కాలనీ సంక్షేమ సంఘం వారు ఘనంగా నిర్వహించారు. అందంగా అలంకరించడిన మండపంలో కొలువైన అమ్మవారిని, దర్శించుకునేందుకు చుట్టుపక్కల కాలనీవాసులు కూడా ఎంతో ఉత్సాహంగా వచ్చి కుంకుమార్చన మరియు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ప్రతిరోజూ పూజానంతరం... మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మలు పేర్చి, లయబద్ధంగా ఆడుతూ - పాడుతూ సంబురాలు చేసుకుంటున్నారు. కాలనీలో.... హిందూ - ముస్లిం - క్రిస్టియన్ అనే బేధం లేకుండా, ఎన్నో సంవత్సరాలుగా... సంక్రాంతి, మహాశివరాత్రి, ఉగాది, శ్రీరామనవమి, బోనాలు, హోళీ, రక్షాబంధన్, బతుకమ్మ, దసరా, దీపావళి,రంజాన్, బక్రీద్,గుడ్ ఫ్రైడే,ర్ క్రిస్మస్,న్యూ ఇయర్ మొదలగు పండుగల్లో, ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటూ,మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారు. కరుణ కలిగిన వారికి స్వపర తేడాలుండవు. అందరూ తనవారే అనుకుంటే తప్ప ఎవరూ కరుణామయులు కాలేరు.భగవంతుని దృష్టిలో అందరూ సమానులేవర్ణాలు వర్గాలు అనే తారతమ్యాలు లేవు. భక్తికి కుల మతాలు అడ్డంకి కాదని నిరూపించారు.కాలనీవాసులు ఎం.ఎ. రసూల్ జవహర్ ఉన్నిసా దంపతులు మరియు డేవిడ్ రాజు మునుకోటి రమా దేవి దంపతులు.ఈ దంపతులు, అమ్మవారికి స్వయంగా ప్రసాదాలు తయారు చేసుకుని వచ్చి, ఉత్సాహంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కమిటీ వారు,ఈ దంపతులను శాలువా కప్పి,సత్కరించి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.


## చంపాపేట డివిజన్ లో అమ్మవారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):దేవి నవరాతుల్లో భాగంగా మంగళవారం రోజు బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ మరియు చంపాపేట డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ నందు నెలకొల్పిన అమ్మవారి మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,రాజిరెడ్డి,సుమన్ గౌడ్,రవి ముదిరాజ్,శ్రీనాధ్,సదానంద్ రెడ్డి,రాఘవేంద్రరావు, సతీష్,చరణ్, ఉమ మహేశ్వర్ పలువురు నాయకులు,నిర్వాహకులు పాల్గొన్నారు.

## చంపాపేట్ లో దేవీశరన్నవరాత్రుల సందర్భంగా ఘనంగా పూజలు..

ప్రజావినికిడి,(చెంపాపేట్):
జె.ఎస్.ఆర్ యూత్ అసోసియేషన్,రెడ్డి కాలనీ,చంపాపేట్ లో దేవీ శరన్నవరాత్రుల ఏర్పాటు చేసిన మండపంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ ...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం చింతల్ 128 డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్, కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని ఇంద్ర సింగ్ నగర్ లో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి మండపాలను మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ సందర్శించి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి,భగత్ సింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనాథ్ రావు,బుచ్చిరెడ్డి, వరదరాజు,ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి,అశోక్, నారాయణరెడ్డి, ఇంద్రసింగ్ నగర్ కాలనీ అధ్యక్షులు భూషణం గౌడ్,అప్పారావు, రాజశేఖర్,భాస్కర్, శ్రీనివాసులు, సత్తయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# సర్వ మానవాళిపై అమ్మవారి కర్ణ కటక్షాలు ఉండాలి :మల్చేల్ రాము..

(షాద్ నగర్ప్రజావినికిడి:
మంగళవారంరోజు షాద్ నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ శివాజీ చౌక్ క్ దగ్గర నెలకొల్పిన భవాని మాత దర్శనం చేసుకుని పూజా కార్యక్రమం లో పాల్గొని తదనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరవణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని అదేవిధంగా రైతులు పాడిపంటలు బాగా పండాలని కోరుకోవడం జరిగింది.



# ఘనంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు...





ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిజాంపేట అభివృద్ధిప్రదాత పేదలపెన్నిధి తనవారికోసం ఎంతకైన నిలబడి కలబడి కొట్లాడే మంచి మనిషి కొలన్ శ్రీనివాస్ రెడ్డిబీ జన్మదిన వేడుకలలో జనజాతరను తలపించే లా పాల్గొన్న అభిమానులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి మరియు ఎన్ఎంసి కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున గజమాలలతో పూలదండలతో శాలువాలతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డిజెసౌండ్ లతో భాణాసంచాల మోతలతో వివిధ రూపాలలో శుభాకంక్షలు తెలియజేస్తూ వారి యొక్క అభిమానాన్ని చాటుకోవటం జరిగింది.... అర్ధరాత్రి నుంచే అభిమానుల కోలాహలం అంబరాన్ని అంటింది నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసి కొలన్ శ్రీనివాస్ రెడ్డి చే 51కొబ్బరికాయలు కొట్టించి మొక్కు చెల్లించిన ఏలూరి సత్య (నాని), బ్రాహ్మణ సంఘం సభ్యులు వేద ఆశీస్సులు అందించగా మస్లిం పెద్దలతో పాటు ,గ్రామ పెద్దలు పెద్ద ఎత్తునపాల్గొనిశు భాకాంక్షలుఅందించగారామచంద్రనాయక్ అలాగే గిరీష వారి బృందం చే కొలన్ శ్రీనివాసరెడ్డి మీద ప్రత్యేక పాటను రూపొందించి జన్మదినకానుకగా అభిమానుల మధ్య విడుదల చేయడం అందరినీ ఆకర్షించింది. ఉదయం నుంచి పోటెత్తిన అభిమానుల ఆనందకేరింతలతో ప్రతిఒక్కరినీ పేరుపేరునా పలకరించి వారి నుంచి శుభాకాంక్షలను అందుకుని ధన్యవాదాలు తెలియజేయటం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చితానంద స్వామి ని కలిసిన
### తుక్కుగూడ విజయ్ కుమార్ శర్మ, ఉప్పునూతల యాదయ్య..





ప్రజావినికిడి, (మహేశ్వరం):అక్టోబర్ 08, దుర్గామాత నవరాత్రి ఉత్సవాల భాగంగా శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదనంద స్వామి ఆశ్రమం భాగ్యనగర్ దిండిగల్లు అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తుక్కుగూడ మున్సిపాలిటీ విజయ్ కుమార్ శర్మ, ఉప్పునూతల యాదయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి సచ్చిదానంద స్వామిని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. దుర్గామాత నవరాత్రుల సందర్భంగా శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దేవి నవరాత్రులలో ఆరో రోజు అమ్మవారికి అభిషేకం అమ్మవారికి కోరికలు ఉన్నవారు మూడు పూలు ఇష్టలక్ష్మి అవతారం అలంకరించారు. అమ్మవారి హెూమం, అర్చన అన్న ప్రసాదాలు స్వామి వారి చేతుల స్వీకరించారు.

# మూసీ సుందరీకరణపై పరస్పర విరుద్ధ ప్రకటనలు

### అబద్ధాలు చెప్పడం మాని నిజాలు చెప్పండి
### చర్చకు వస్తారా అంటూ భట్టికి జగదీశ్ రెడ్డి సవాల్

హైదరాబాద్ అక్టోబర్ 8ప్రజావినికిడి:మూసీ సుందరీకరణకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర ఉన్న ప్రణాళిక ఏంటో చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రిది ఒక మాట అయితే.. మంత్రివర్గానిది మరో మాటగా ఉందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మూసీని ఏం చేయదలుచుకున్నారో ఇప్పటి వరకు చెప్పలేదు. లక్షా 50 వేల కోట్లు సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎవడు చెప్పాడు అంటుండు. ఎవడు చెప్పాలో వాడే చెప్పిండు.. రేవంత్ రెడ్డి చెప్పింది కూడా మంత్రులు మీకు తెల్వట్లేదు. చెరువుల విషయంలో భట్టి విక్రమార్క చర్చకు సిద్ధమా..అని ప్రశ్నించారు. గూగుల్ మ్యాప్స్ మొదలైనప్పటి నుంచి చెరువుల పరిస్థితి ఏమిటో చూద్దాం. భట్టి విక్రమార్క ప్రకటించిన జాబితా ప్రకారం అక్రమ నిర్మాణాలు కూల్చే దమ్ముందా..? కూల్చివేతలతో ఇప్పటికే రూ. వెయ్యి కోట్లకు పైగా ప్రజల ఆస్తులకు నష్టం కలిగింది. రూ. వందల కోట్లు కొల్లగొట్టి కడుపులు నింపుకోవాలనేది ఆలోచన. హుస్సేన్ సాగర్,



మూసీ పాపాలకు కాంగ్రెస్ కారణం కాదా..? అని జగదీశ్ రెడ్డి కడిగిపారేశారు. మేము కట్టిన ప్రాజెక్టులతో నీళ్లివ్వడం చేత కావట్లే.. కరెంట్ ఇవ్వడం చేత కావట్లే, మంచి నీళ్లు ఇవ్వడం చేత కావట్లే. కానీ లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణ చేస్తాడంట అని జగదీశ్ రెడ్డి విమర్శించారు. మూసీ ప్రక్షాళన కోసం నివాసిత ప్రజలను నిర్వాసితులుగా మార్చడం సరికాదని జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ కట్టడాలను మేం చూపిస్తాం కూల్చుతారా..? మూసీపై చర్చకు సిద్ధమా.. అని భట్టి విక్రమార్కకు జగదీశ్ రెడ్డి సవాల్ చేశారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందని జీతాలు
### దండగమారి ప్రభుత్వంలో పస్తులే అంటూ..కెటీఆర్ విమర్శలు

హైదరాబాద్ అక్టోబర్ 8ప్రజావినికిడి: ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా.. అని నిలదీశారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాల్లేవ్ అని తెలిపారు. పంచాయతీ వర్కర్స్, మున్సిపాలిటీ కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, హాస్టల్ వర్కర్స్, గెస్ట్ లెక్చరర్స్.. ఇలా ప్రతీ శాఖలో వేతనాల్లేక చిరుద్యోగులు విలవిలలాడిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరుద్యోగులు కుటుంబాలను నెట్టుకురావడానికి అప్పులు చేసి నానా తిప్పలు పడుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఒకటో తారీఖునే జీతాలు ఇస్తామని పలికిన ప్రగల్భాలు ఎటుబాయె..? దసరా దగ్గరికి వచ్చింది..సరుకులు కొనడానికి చేతిలో నయాపైసా లేదు..! నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో డితే బతుకు బండి నడిచేదెట్లా..? 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయినయ్..? చిరుద్యోగులు.. చిన్నజీతాల కార్మికుల అవస్థలను పట్టించుకోండి..వెంటనే వేతనాలు చెల్లించండి అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ డిమాండ్ చేశారు.



# ఎమ్మెల్యే దానం ఆదేశం తో అధికారులతో మామిడి నర్సింగ్ రావు సమావేశం...


### రెండు కోట్లతో అభివృద్ధి పనులకు అధికారుల అంగీకారం...



ప్రజావినికిడి, (ఖైరతాబాద్):అక్టోబర్ 8: ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్ ఆదేశానుసారం 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులు మామిడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్ అలాగే ఏ ఈ విజయ్ కుమార్ తో వివిధ బస్తీల లీడర్లతో బస్తి సమస్యల మీద చర్చించడం జరిగింది. సానుకూలంగా స్పందించి డివిజన్ లో రెండు కోట్లతో పనులను త్వరితగచిన చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ సీనియర్ నాయకులు ఆకుల రాజు,దయ్యాల దాసు,పాల లక్ష్మయ్య, వెల్తూరి అశోక్, సాయిల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్ కుమార్..





ప్రజావినికిడి,(కొత్తపేట): శ్రీనివాస యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తపేట డివిజన్ నాయకుడు పవన్ కుమార్ హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ముక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పవన్ కుమార్ అంబాల మల్లేష్ గౌడ్ ఏర్పుల గాలయ్య,మల్లె పాక యాదగిరి,సంపత్ గౌడ్, ఎం.సత్యనారాయణ, సుబ్బయ్య,హరి శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం ప్రతాప్ కు ఆహ్వానం...



ప్రజా వినికిడి,(కుత్బుల్లాపూర్): నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని,తెలుగు తల్లి నగర్ లో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ వారు నిర్వహిస్తున్నటువంటి,
శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు, ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కె.యం.ప్రతాప్ ని విచ్చేయమని ఆహ్వానించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ట్తారా సింగ్, జయమ్మ,సంగీత, రత్నమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కాశ్మీర్ ఫలితాలు బిజెపికి దెబ్బ !



హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి: కేంద్రంలోని బిజెపి అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నా ..ప్రజలు పెద్దగా ఆమోదించడం లేదు. ప్రజలు వాటిని గుర్తించడం లేదు. ప్రజలు తమ జీవికకు సంబంధించి మాత్రమే ఆలోచిస్తారు. దేశం గురించి ఆలోచించే స్థితిలో లేరు. అందుకే దేశం రెండువేల ఏళ్ల పాటు పరాయిపాలనలో మగ్గింది. దేశం ముక్క చెక్కలయ్యింది. అయినా ప్రజల్లో ఇది నా దేశం అన్న భావన రావడం లేదు. ఇజ్రాయిల్ తరహాలో ఇది నా జన్మభూమి అన్న భావన కలగడం లేదు. దేశంతో ఉన్న అనుబంధం తెగిపోవడమే ఇందుకు కారణం. విభజన సమయంలో ప్రజలు తిరుగుబాటు చేయలేక పోయారు. స్వాతంత్ర్య ఉద్యమం ఉవ్వెత్తున సాగినా స్వరాజ్యం సిద్ధించడంలో ఆలస్యానికి ప్రజల్లో పట్టుదల లేకపోవడమే కారణమని విశ్లేషకుల అభిప్రాయం. ఇదంతా ప్రస్తావన ఎందుకంటే..కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు.. అయోధ్యలో రామజన్మభూమిలో రామాలయ నిర్మాణం తరవాత జరిగిన ఎన్నికలను విశ్లేషించినప్పుడు ఈ విషయం స్పష్టంగా గోచరమయ్యింది. కాశ్మీర్ ఎన్నికల్లో బిజెపి పూర్తిగా అధికారం పొందలేకపోయింది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్యతో పాటు పరిసర ప్రాంతాల్లో ప్రలజు బిజెపియేతర పార్టీలకు పట్టం కట్టారు. ఇలా ఎందుకు జరుగుతుందో అని బిజెపి పాలకులు లెక్కలు వేయడం లేదు. 370 రద్దు చేసిన తరవాత కాశ్మీర్ తప్ప దేశంలోని మిగతా ప్రాంతాల ప్రజలు హర్షించారు. అయోధ్య ఆలయ నిర్మాణం తరవాత కూడా దేశమంతా, ప్రపంచమంతా హర్షించింది. కానీ ఓట్లు మాత్రం బిజెపికి పడలేదు. ఇక్కడ ఓట్లు వేరు..విధాన నిర్ణయాలు వేరని బిజెపి గుర్తించడం లేదు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోవలసిందే. అలాగే ప్రజల బాగోగులు, వారి సమస్యలను కూడా చర్చించా ల్సిందే. కానీ బిజెపి అలా చేయడం లేదు. దీంతో ప్రజలు బిజెపి నిర్ణయాలను స్వాగతించినా..ఓట్లను మాత్రం వేయడం లేదు. ఈ విషయంలో బిజెపి అధ్యయనం చేయడం లేదనే చెప్పాలి. ప్రజలకు మెరుగైన పాలన అందించడం వేరు..విధాన నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వేరని గుర్తించలేకపోతోంది. ప్రజలకు కావాల్సింది బతకడానికి అనువైన పరిస్థితులు. పనిచేసుకునేలా ఉపాధి అవకాశాలు రావాలి. పరిశ్రమలు రావాలి. విద్య, వైద్య రంగాల్లో పరిస్థితులు మెరుగు పడాలి. పన్నుల హేతుబద్ధీకరణ జరగాలి. పేదలు నేరుగా పాఠశాలలకు వెళ్లి చదువుకోగలగాలి. జబ్బు చేస్తే నేరుగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించు కోగలగాలి. అలాంటి వాటిపై దృష్టి పెట్టడంలో బిజెపి పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. విద్యావైద్య రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. రవాణా సౌకర్యాలు మెరుగు పడాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలగాలి. ఇవన్నీ చేసేందుకు అవసర మైన నిధులు కేటాయించాలి. రవాణా ధరలు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలి. రూపాయికి విలువ లేని కాలమిది. వంద రూపాయాలకు భోజనం దొరకని గడ్డుకాలమిది. ఇలా ఎందుకు జరుగుతుందో..ఎందుకు దరలు విపరీతంగా పెరుగుతున్నాయో అన్న విషయాలపై కేంద్రం చర్చించడం లేదు. విశ్లేషించడం లేదు. ఇకపోతే ఉపాధి కోసం సొంతంగా కాళ్లపై నిలబడాలనుకునే వారికి రుణాలు విరివిగా దక్కాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలు తక్కువ వడ్డీలకు దక్కాలి. పనిచేసేందుకు అవకాశాలు రావాలి. కానీ అలా జరగడం లేదన్న విషయం గుర్తించి నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపతేం చేసే దిశగా ప్రయత్నాలు సాగడం లేదు. మోడీ మాటలు కోటలు దాటడం లేదు. అందమైన మాటలతో ప్రజలను ఎల్లకాలం బురిడీ కొట్టించలేమని గుర్తించాలి. అందుకే వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న సామెత ఇప్పుడు బీజేపీకి సరిగ్గా సరిపోతుంది. మొన్న సార్వత్రిక ఎన్నికల్లో,నేటి జమ్మూకశ్మీర్ ఎన్నికల ఫలితాలు చూస్తే ఇదే స్పష్టం అవుతుంది. 500 ఏళ్ల హిందువుల కల అయోధ్య రామ మందిర నిర్మాణం చేపట్టినా, ఆర్టికల్ 370 రద్దు చేసినా బీజేపీకి చేదు ఫలితం ఎదురైంది. రామ మందిరాన్ని కట్టించి హిందువుల చిరకాల కోరికను నిజం చేసి చూపించారు ప్రధాని మోదీ. అవాంతరాలు, అడ్డంకులు..కోర్టు కేసులు..వివాదాలు అన్నీ ఒక్కొటిగా దాటుకుని భవ్య రామ మందిరం నిర్మాణం పూర్తి చేశారు. రాముడి ప్రతిష్ఠ జరిపారు. దేశమంతా హర్షించింది. అయోధ్య రాముడి సమస్యకు ఇన్నాళ్లకు ఓ పరిస్కారం దక్కిందని దేశ ప్రజలు సంతోష పడ్డారు. అయితే రామ మందిరం నిర్మాణం పూర్తి చేశామన్న ఉత్సాహంతో లోక్ సభ ఎన్నికలకు దిగిన బీజేపీకి ఊహించని షాక్ తగిలింది. అయోధ్య అసెంబ్లీ ఉన్న ఫైజాబాద్ లోక్ సభ నియోజకవర్గాన్ని ఇండీ కూటమిలోని సమాజ్ వాదీ పార్టీ గెలుచుకుంది. అంటే ఇన్నేళ్ల కలను తీర్చిన అయోధ్య ప్రజలు చుట్టు పక్కల నియోజకవర్గాల వాళ్లు బీజేపీని తిరస్కరించారు. ఇది బీజేపికి ఊహించని షాక్ అని చెప్పవచ్చు. అంటే అయోధ్య ఆలయం వద్ద చుట్టుపక్కల ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. అయోధ్ అభివృద్ధిలో స్థలాలు కోల్పోయిన వారు ఆనందంగా లేరు. వారికి తగిన పరిహారం దక్కలేదు. తాజాగా రెండో షాక్ తగిలింది. ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో విలీనం చేసినా ఫలితలం లేకుండా పోయింది. కారణం అప్పటికే అక్కడి హిందువులను తన్ని తరిమేశారు. దీంతో అక్కడ పూర్వం నుంచి ఉంటూ వచ్చిన హిందువులు, పండిట్లను కాశ్మీర్‌కు తిరిగి తీసుకుని రాలేక పోయారు. ఆర్టికల్ 370 రద్దు కోసం బీజేపీ ప్రభుత్వం ఏళ్లుగా వ్యూహం పన్నింది. ఫలితంగా కశ్మీర్ రాష్ట్రం హోదా కోల్పోయి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్ము కశ్మీర్ , లద్దాఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలు కొత్త ప్రయాణం మొదలు పెట్టాయి. 370 రద్దు తర్వాత తొలిసారిగా అక్కడ ఎన్నికలు జరిగాయి. పాకిస్థాన్ కబంధ హస్తాల్లోనూ..వేర్పాటు వాద శక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్న కశ్మీర్‌ను పూర్తిగా దేశం చేతుల్లోకి తెచ్చుకునేలా.. చేసిన చర్యకు దేశభక్తితో ప్రజలంతా ఉప్పొంగిపోయారు. కానీ స్థానికంగా ఉన్నవారు మాత్రం పాక్ మనస్థత్వం నుంచి బయటపడలేదు. అందుకే అక్కడి ప్రజలు బీజేపీకి పట్టం కట్టలేదు. ఛాందసవాద పార్టీలకే ప్రజలు ఓటేశారు. పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న మోదీని గద్దె దింపాలని కాంగ్రెస్ దేశంలోనే చాలా విపక్షాలు ఏకం చేసి ఇండీ కూటమిగా ఏర్పడ్డాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఊహించనంత పోటీ ఇచ్చింది కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండీ కూటమి. సొంతంగా 99 ఎంపీ స్థానాలు గెలుచుకుని బీజేపీ ఆధిక్యాన్ని తగ్గించటమే కాదు..పార్లమెంటులో బీజేపీ ఆటలు సాగే అవకాశం లేనంత పెద్దశక్తిగా నిలబడింది. మొత్తంగా ప్రజలు నిత్యం ఎదురయ్యే సమస్యలకే ప్రాధాన్యం ఇస్తారని పాలకులు గుర్తించాలి. 370 ఆర్టికల్ రద్దు చేసినా ఇంకా అక్కడి ప్రజలు ఛాందసవాద పార్టీల గుప్పటి నుంచి బయటపడలేదు. దీనిని గుర్తించి బిజెపి తగు నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. విజయగర్వంతో కాకుండా వివేచనతో అడుగులు వేయకపోతే ఈ విజయాలు కూడా దక్కవని బిజెపి నాయకత్వం గుర్తిస్తే మంచిది.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

## మోహినీ అవతారంలో దర్శనమిచ్చిన శ్రీవారు - మాడవీధుల్లో స్వామిని దర్శించి తరించిన భక్తులు

తిరుమల అక్టోబర్ 8(ప్రజావినికిడి:తిరుమల తిరుపతి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన మంగళవారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. శ్రీనివాసుడు విశ్వ సుందరి మోహిని రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై దర్శనమిచ్చారు. మోహినీ అవతారం.. మాయా మోహ నాశనం. ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలా విలాసమేనని, తన భక్తులు కానివారు ఈ జగన్మాయలోలులు కాక తప్పదని చాటి చెబుతున్నారని విశ్వాసం. విశ్వమంతా తన మాయ



సృష్టి అని భక్తులకు సందేశం ఇస్తుంది. ఈ మాయను అధిగమించాలంటే అందరూ ఆయనను ఆరాధించాలి. రంగురంగుల పట్టు వస్త్రాలు ధరించి, మిరుమిట్లు గొలిపే ఆభరణాలు ధరించి, చక్కగా అలంకరించబడిన పల్లకిపై కూర్చొని.. పక్కనే మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై అభయమిచ్చారు. ÷రిళిహిని అవతారంలో పక్కనే తిరుచ్చిపై శ్రీకృష్ణుడు అలంకృతుడై నాలుగు మాడ వీధుల్లో గజరాజులు ముందు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాల నడుమ భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ దర్శనం ఇచ్చారు శ్రీవారు. బ్రహ్మోత్సవాల్లో ఈ రోజు కీలక ఘట్టం గరుడ సేవ ఉండనున్నందున తిరుమల కొండ భక్తులతో కిటకిలాడుతోంది. మరోవైపు శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. శివారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్ వకుళమాత రెస్ట్ హౌస్ వరకు ఉంది. తిరుమల పీఠాధిపతులు, టీటీడీ ఈవో శ్రీ జె శ్యామలరావు, అడిషనల్ ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, శ్రీ వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీ శ్రీధర్, ఇతర ముఖ్య అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి 9 గంటల నుంచే తిరుమల ఘాట్ రోడ్డులో బైక్స్ లకు నో ఎంట్రీ బోర్డ్ పెట్టేశారు. మరోవైపు తిరుమలలో గ్యాలరీల్లో సుమారు 2 లక్షల మంది భక్తులు వాహన సేవను వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. తిరుమలలోని ప్రధాన కూడళ్లలో 28 భారీ ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేసిన టిటిడి. కొండపై ఎక్కడున్నా భక్తులు గరుడసేవను తిలకించేలా ఏర్పాట్లు చేసింది. పోలీసు, టీటీడీ విజిలెన్స్, అక్టోపస్, బాంబ్ డిస్పోజబుల్ సిబ్బందితో కలిపి 7 వేల తో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. 2700 సీసీ కెమెరాలతో నిఘా పెట్టారు. భక్తులు రద్దీగా ఉండే ప్రాంతాల్లో దొంగలను ఆట కట్టించేందుకు సాంకేతికత ను వినియోగిస్తోంది చిన్నారులు, వృద్ధులు, మానసిక వికలాంగులు తప్పిపోతే గుర్తించేందుకు 10 చోట్ల జియో ట్యాగింగ్ ను కూడా టీటీడీ ఏర్పాటు చేసింది.

# కుల గణనకు సర్కారు కసరత్తులు

## అధికారులతో మంత్రి పొన్నం సమావేశం షెడ్యూల్, విధివిధానాల రూపకల్పనపై చర్చ

హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి:

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేపట్టడానికి కాంగ్రెస్ సర్కారు కసరత్తులు చేస్తోంది. ఈ మేరకు కుల గణనపై షెడ్యూల్ ఖరారు చేయడానికి రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సచివాలయంలో మంగళవారం కీలక సమావేశం జరిగింది. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, కమిషన్ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక, బిహార్, ఆంధ్రప్రదేశ్‌లో చేసిన కుల గణనపై చర్చించారు.



కర్ణాటకలో బీసీ కమిషన్ చేసిన సర్వే, బిహార్‌లో జీఏడీ ద్వారా చేసిన సర్వే, ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ రాజ్ ద్వారా సర్వే చేసిన అంశాలపై మాట్లాడారు. ఈ మూడు రాష్ట్రాల్లో అనుసరించిన పద్ధతులను పరిశీలించి, అందులో ఉత్తమ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కుల గణన సర్వే నివేదిక ఎస్సీ వర్గీకరణకు సైతం ఉపయోగపడుతుందనే అంశమూ చర్చకు వచ్చింది. నివేదిక పారదర్శకంగా ఉండటానికి కుల గణనను జీఏడీ లేదా పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖ ద్వారా చేయించే విషయంపై రెండు మూడు రోజుల్లో సీనియర్ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నారు. కుల గణనను సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలోని కమిటీ పర్యవేక్షించేలా చూడాలని అభిప్రాయపడ్డారు. కులగణన చేపడితే నెల రోజుల్లో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేశ్ కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆకాశాన్నంటిన టమాటా, ఉల్లి ధరలు

## రూ. 100 దాటేసిన కిలో టమాటారూ. 70 వరకు చేరుకున్న కిలో ఉల్లి

## ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తగ్గిన దిగుబడి

హైదరాబాద్ అక్టోబర్ 8(ప్రజావినికిడి:

రెండు తెలుగు రాష్ట్రాల్లో టమాటా, ఉల్లి ధరలు ఆకాశాన్నంటాయి. నెల క్రితం వరకు కిలో రూ . 30 వరకు ఉన్న టమాటా ధర... కొన్ని రోజులుగా భారీగా పెరుగుతోంది. ప్రస్తుతం హెూల్ సేల్ మార్కెట్ లో కిలో టమాటా రూ. 70 నుంచి రూ. 80 వరకు ఉంది. రీటైల్ మార్కెట్లో రూ. 100ను దాటేసింది. ఉల్లి ధర కూడా రిటైల్ మార్కెట్లో భారీగా పెరిగింది. ప్రస్తుతం కిలో ఉల్లి ధర రూ. 60 నుంచి రూ. 70 వరకు ఉంది. భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడమే ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెపుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుకున్నంతగా పంట రాకపోవడం కూడా దీనికి కారణమని అంటున్నారు.

# అట్టహాసంగా జాతీయచలన చిత్ర అవార్డులు

## రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న చిత్ర ప్రముఖులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 8(ప్రజావినికిడి: భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. 70వ నేషనల్ సినీ అవార్డ్స్ ప్రదానోత్సవం.. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతోంది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము.. విజేతలకు అవార్డులని అందించారు. ఈ వేడుకకు దాదాపు అన్ని సినీ ఇండస్ట్రీకి చెందిన నటీనటులు, ప్రముఖులు హాజరయ్యారు. తెలుగు నుంచి 'కార్తికేయ 2'కి ఉత్తమ ప్రాంతీయ చిత్ర కేటగిరీలో పురస్కారం దక్కింది. దర్శకుడు చందు మొండేటి దీన్ని అందుకున్నారు. 'తిరు' చిత్రానికి ఉత్తమ నటిగా నిత్యా మీనన్, 'కాంతార' మూవీకి గానూ ఉత్తమ నటుడిగా రిషభ్ శెట్టి అవార్డులు అందుకున్నారు. బాలీవుడ్ దిగ్గజ నటుడు మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రదానం చేశారు. టాలీవుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కి అవార్డ్ ఇవ్వాలి. కానీ లైంగిక ఆరోపణల కేసు కారణంగా దీన్ని రద్దు చేశారు. 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలు అట్టహాసంగా సాగింది. ఇందులోభాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో చలన చిత్ర పరిశ్రమలో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగులో స్టార్ హీరో నిఖిల్ హీరోగా నటించిన కార్తికేయ 2 చిత్రానికి బెస్ట్ తెలుగు ఫిల్మ్ విభాగంలో జాతీయ అవార్డు దక్కింది. కాగా ఈ చిత్రానికి టాలీవుడ్ ప్రముఖ డైరెక్టర్ చందు మొండేటి దర్శకత్వం వహించగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటించింది. మిస్టరీ, యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఇక కన్నడలో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రానికి కూడా రెండు అవార్డులు లభించాయి. ఇందులో ఉత్తమ నటుడి విభాగంలో రిషబ్ శెట్టి, బెస్ట్ పాపులర్ సినిమా విభాగంలో కాంతార చిత్రానికి నేషనల్ అవార్డులు లభించాయి. ఈ చిత్రం పాన్ ఇండియా భాషలలో విడుదల చెయ్యగా పెద్ద హిట్ అయ్యింది. ఈ క్రమంలో దాదాపుగా రూ.450 కోట్లు(గ్రాస్) వసూళ్లు సాధించింది. రిషబ్ శెట్టి మాట్లాడుతూ కాంతారా చిత్రానికి రెండు అవార్డులు రావడంతో ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే రీజినల్ చిత్రాలని అవార్డులతో ప్రోత్సహిస్తే ఎంతోమంది దర్శకనిర్మాతలు సినిమాలు చెయ్యడానికి ముందుకు వస్తారని అన్నారు.




# గేమ్ చేంజర్ టీజర్ డేట్ ఛేంజ్

## దసరాకు కాదు...దీపవాళికి అంటూ తమన్ పోస్ట్

రామ్‌చరణ్- శంకర్‌ల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్ ఛేంజర్' టీజర్ దసరాకు రావడం లేదు. దీపావళికి వస్తుందని తాజాగా దీనిపై సంగీత దర్శకుడు తమన్ పోస్ట్ పెట్టారు. టీజర్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. దసరాకు టీజర్ రాలేదని నిరాశపడొద్దు ఫ్రెండ్స్. టీమ్ నిరంతరం ఆ పనుల్లోనే ఉంది. ప్రతినెలా ఒక లిరికల్ పాటను విడుదల చేయడం కోసం అన్ని పాటలకు లిరిక్స్ వర్క్ పూర్తి చేశాం. ఈ నెలలో అక్టోబర్ 30న ఒక పాట రానుంది. సినిమా డిసెంబర్ 20న కచ్చితంగా మీ ముందుకువస్తుంది' అని పోస్ట్ పెట్టారు. 'రా మచ్చా..' సాంగ్ వంద మిలియన్ల వ్యూస్‌ను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇక ఓ నెటిజన్‌కు రిప్లై ఇస్తూ.. దీపావళికి టీజర్ ఉంటుందన్నారు. 'దీని టీజర్ కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారని మేం అర్థం చేసుకోగలం. ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. అవుట్‌పుట్ కోసం ఎక్కడా రాజీపడడం లేదు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెద్దఎత్తున జరుగుతున్నాయి. దసరాకు విడుదల కాకపోతే దీపావళికి టీజర్ ఉంటుంది. దీనికి సంబంధించిన అప్‌డేట్స్ నేను ఎప్పటికప్పుడు అందిస్తుంటాను. మీరంతా అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. 'గేమ్ ఛేంజర్' విషయానికొస్తే.. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అద్వాణీ హీరోయిన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు

# గుణశేఖర్ ఈసారి ప్రయోగమే.. కానీ..

ఒక్కడు, చూడాలని వుంది సినిమాలతో ఒకప్పుడు ట్రెండ్ సెట్ చేసిన దర్శకుడు గుణశేఖర్. ఇక 'రుద్రమదేవి' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. అయితే, అదే తరహాలో తెరకెక్కించిన 'శాకుంతలం' మాత్రం పెద్దగా ప్రేక్షకాదరణ పొందలేదు. ఈ సినిమా కమర్షియల్ పరంగా కూడా పెద్దగా నిలదొక్కుకోలేకపోయింది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా వసూళ్లు అంచనాలకు తక్కువగా ఉండటంతో గుణశేఖర్ కెరీర్‌లో కొంత గ్యాప్ వచ్చింది.'శాకుంతలం' తర్వాత గుణశేఖర్ కొంచెం సమయం తీసుకొని కొత్త ప్రాజెక్ట్ కోసం సన్నాహాలు చేశారు. అలా ట్రెండుకు తగ్గట్లుగా తెరకెక్కించబోతున్న కొత్త చిత్రం 'యుఫోరియా'. ఈ సినిమా ద్వారా గుణశేఖర్ మరోసారి ట్రెండీ కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. సినిమాకి ఎంచుకున్న టైటిల్ 'యుఫోరియా' అని వినిపించినప్పుడే ప్రేక్షకుల్లో ఆసక్తి మొదలైంది. అయితే, ఇటీవల విడుదలైన టీజర్ గ్లింప్స్ చూసిన తర్వాత, టైటిల్ అచ్చంగా సరిపోయిందని చెప్పుకోవచ్చు.

టీజర్ గ్లింప్స్ చూస్తే, ఈ సినిమా సమాజంలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగం, మహిళలపై లైంగిక దాడుల వంటి తీవ్రమైన సమస్యల చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. గుణశేఖర్ ఈ కాలంలో ప్రాధాన్యత కలిగిన ఈ సమస్యలను తన సినిమాలో ప్రదర్శించబోతున్నాడు. గ్లింప్స్‌లో చూపించిన విజువల్స్ కూడా ఈ అంశాలను స్పష్టంగా హైలైట్ చేస్తాయి.ఇప్పటివరకు వచ్చిన సమాచారం ప్రకారం, 'యుఫోరియా'లో ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల




యువత అనేక రకాల సమస్యలకు గురవుతున్నారని, అదే సమయంలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు వంటి విషయాలను ప్రధానంగా ఫోకస్ చేస్తుందని తెలుస్తోంది. ఈ కాన్సెప్ట్ కచ్చితంగా సమాజానికి సంబంధించి ఉన్న యధార్థ విషయాలను కలిగి ఉండడంతో, ప్రేక్షకులను ఈ చిత్రానికి ఆకర్షించే అవకాశం ఉంది.

అయితే, ట్రెండీ కాన్సెప్ట్ ఉండటం ఎంత వాస్తవమో, టేకింగ్ విషయంలో గుణశేఖర్ అంతంత మాత్రంగానే కనిపిస్తున్నాడని చాలామంది భావిస్తున్నారు. టీజర్ గ్లింప్స్‌లో చూపించిన కొన్ని సీన్లు చూసినప్పుడు, ఒక రకమైన అలజడి కలిగించే దృశ్యాలు ఉన్నాయి. ముఖ్యంగా లైంగిక దాడులు, డ్రగ్స్ వినియోగంపై ఎక్కువగా ఫోకస్ చేయడం వల్ల సినిమాను ప్రేక్షకులు ఎలా స్వీకరిస్తారనేది ఆసక్తికరమైన విషయం. సినిమా మొత్తం ఈ అంశాల చుట్టూ తిరుగుతుందని గ్లింప్స్ ద్వారా అర్థమవుతోంది.

'యుఫోరియా' చిత్రం చెడును చూపించి చివర్లో ఒక సందేశం ఇవ్వాలనే ప్రయత్నం చేయబోతున్నట్లుగా కనిపిస్తోంది. అయితే, ఈ రకమైన కష్టమైన కాన్సెప్ట్‌ను ఎంచుకున్న గుణశేఖర్, సినిమా చివరకు ప్రేక్షకులను ఎంతవరకు మెప్పిస్తాడో చూడాలి. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలలో సీనియర్ నటి భూమిక చావ్లా, కొత్త నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు తెలుస్తోంది. మరి గుణశేఖర్ ఈ సినిమాతో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటారో చూడాలి.

# నిర్మాతగా 'సార్' బ్యూటీ..!



మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ తెలుగు లో భీమ్లా నాయక్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ సినిమాలో హీరోయిన్ గా కాకున్నా తన నటనతో మెప్పించింది. ఆ తర్వాత వరుసగా బింబిసార, సార్, విరూపాక్ష సినిమాలతో సక్సెస్ ను దక్కించుకుంది. లక్కీ బ్యూటీ అంటూ పేరు సొంతం చేసుకున్న సంయుక్తం మీనన్ ఈ మధ్య కాలంలో సినిమాల సంఖ్య తగ్గించింది. వరుసగా సినిమాలు చేయకుండా ఆచితూచి సినిమాలకు కమిట్ అవుతున్న ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ ప్రస్తుతం నాలుగు అయిదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క సినిమాతో రాని సంయుక్త మీనన్ వచ్చే ఏడాదిలో మూడు నాలుగు సినిమాలతో రాబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. అందులో ఒకటి లేడీ ఓరియంటెడ్ మూవీ ఉందని తెలుస్తోంది. హీరోయిన్ గా మంచి ఆఫర్లు వస్తున్న సమయంలో అనూహ్యంగా ఈమె లేడీ ఓరియంటెడ్ సినిమాను చేయడం విడ్డూరంగా ఉందంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం ఆమె తీసుకున్న సాహస నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. రాజేష్ దండా నిర్మాణంలో ఒక భారీ లేడీ ఓరియంటెడ్ సినిమా రూపొందుతోంది. అందులో ఈమె హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మధ్య కాలంలో హీరోలు ఎక్కువ మంది తమ సినిమాల నిర్మాణ భాగస్వామ్యులుగా ఉంటున్నారు. కొందరు తమ సినిమాలను తామే సమర్పించుకోవడం జరుగుతుంది. ఇప్పుడు సంయుక్త మీనన్ తన పారితోషికంతో పాటు కొంత మొత్తాన్ని సినిమాలో పెట్టి సమర్పకురాలిగా వ్యవహరించబోతుంది. ఇప్పటి వరకు సంయుక్త చాలా సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. కానీ మొదటి సారి నిర్మాతగా సినిమాను చేసేందుకు సిద్ధం అయింది. తన నిర్మాణంలో తానే హీరోయిన్ గా నటిస్తున్న కారణంగా కచ్చితంగా సినిమాలో మ్యాటర్ ఉంటుంది అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. సంయుక్త మీనన్ కేవలం తెలుగులో మాత్రమే కాకుండా తమిళ్, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రాజేష్ దండా నిర్మాణంలో ప్రస్తుతం సంయుక్త మీనన్ చేస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ కథ మొదట సమంత వద్దకు వెళ్లిందట. ఆ సినిమా కథ ను సమంత ఓకే చెప్పింది. కానీ సమయం కావాలంటూ అడిగింది. చాలా రోజులు సమంత డేట్ల కోసం వెయిట్ చేసిన రాజేష్ దండా చివరకు ఆమె డేట్లు లభించక పోవడంతో చేసేది లేక సంయుక్త మీనన్ తో సినిమాను చేసేందుకు రెడీ అయ్యాడు అనే వార్తలు వస్తున్నాయి.

# సినిమా హిట్టవ్వాలని ఉపవాస దీక్ష చేపట్టిన ఫ్లాప్ హీరోయిన్!

టాలీవుడ్ లో హీరోయిన్ గా నిలదొక్కుకోవడానికి గట్టిగా ట్రై చేస్తున్న అందాల భామల్లో కావ్య థాపర్ ఒకరు. 2018లో 'ఈ మాయ పేరేమిటో' అనే చిన్న సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. తెలుగులో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందం, అభినయం రెండూ ఉన్నా సరే, అనుకున్నంత క్రేజ్ తెచ్చుకోలేకపోయింది. అవకాశాలు అందుకుంటోంది కానీ, విజయాలు సాధించలేకపోతోంది. 'ఊరి పేరు భైరవకోన' డీసెంట్ గా ఆడినా, 'డబుల్ ఇస్మార్ట్' మూవీ డిజాస్టర్ గా మారింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'విశ్వం' సినిమాపైనే బోలెడన్ని ఆశలు పెట్టుకుంది కావ్య. గోపీచంద్, కావ్య థాపర్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ "విశ్వం". శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని దసరా పండగ సందర్భంగా థియేటర్లలోకి రావడానికి రెడీ అయింది. అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా కచ్చితంగా మంచి హిట్ అవుతుందని, తనకు మంచి పేరు తెచ్చిపెడుతుందని కావ్య నమ్మకంగా ఉంది. విశ్వం సినిమాలో కాస్ట్యూమ్ డిజైనర్ రోల్ ప్లే చేసింది కావ్య థాపర్. ఆమెది మోడ్రన్ గా ఉండే అమ్మాయి పాత్ర. ఆమె క్యారక్టర్ లో కాస్త గ్రే షేడ్ కనిపిస్తుందని టాక్. ఇప్పటి వరకూ సరైన సక్సెస్ రుచి చూడని ఈ బ్యూటీ.. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలని స్ట్రాంగ్ గా ఫిక్స్ అయిపోయింది. అందుకే సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించాలని కోరుకుంటూ పూజలు చేయడమే కాదు, ఉపవాస దీక్ష చేపట్టింది. తన లైఫ్ లోనే మొదటిసారిగా నవరాత్రికి సంధర్భంగా తొమ్మిది రోజుల పాటు ఫాస్టింగ్ చేస్తున్నట్లుగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. మరి ఆమె పూజలు ఫలించి విజయ దశమికి మంచి విజయం వరిస్తుందేమో చూడాలి. నిజానికి 'విశ్వం' సినిమా కావ్య థాపర్ తో పాటుగా డైరెక్టర్ శ్రీను వైట్ల, హీరో గోపీచంద్, నిర్మాత విశ్వ ప్రసాద్ కు కూడా కీలకమనే చెప్పాలి. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న గోపీ, హిట్టు కొట్టి మళ్ళీ ట్రాక్ లోకి రావాలని చూస్తున్నారు. దాదాపు ఆరేళ్ల తర్వాత మెగా ఫోన్ పట్టిన శ్రీను వైట్ల.. బ్లాక్ బస్టర్ తో బౌన్స్ బ్యాక్ అవ్వాలని భావిస్తున్నారు. అలానే కమర్షియల్ సక్సెస్ సాధించి లాభాలు వెనసుకోవాలని ప్రొడ్యూసర్స్ చూస్తున్నారు. కాబట్టి వీరందరికీ ఈ సినిమా తప్పకుండా హిట్టవ్వాల్సిన అవసరం ఉంది. ఇకపోతే టాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించడానికి, కావ్య థాపర్ తెలుగు భాష మీద పట్టు సాధించడానికి కష్ట పడుతోంది. టీచర్ ను పెట్టుకొని తెలుగు నేర్చుకుంటోంది. 'విశ్వం' సినిమా రిలీజ్ అవ్వకముందే అమ్మడు మరో మూడు కొత్త ప్రాజెక్ట్స్ కు సైన్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే వీటికి సంబంధించిన వివరాలు వెల్లడి కానున్నాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.



# వెంకీ మూవీ సీరియల్ పై శ్రీను వైట్ల ఆసక్తి



రవితేజ హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వెంకీ' 2004లో విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకోవడమే కాదు.. ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అందులోని పలు సన్నివేశాలను తలచుకోవడమే ఆలస్యం ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు పూస్తాయి. తాజాగా ఈ సినిమా సీక్వెల్ ఏ హీరోతో చేస్తారనే ప్రశ్నకు శ్రీను వైట్ల సమాధానమిచ్చారు. ఆయన తాజా చిత్రం 'విశ్వం' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో 'వెంకీ' గురించి మాట్లాడారు. వెంకీ' సీక్వెల్ ఎవరితో చేస్తాననేది చెప్పడం కష్టం. అందులో నటించే హీరో కచ్చితంగా నాకు మంచి స్నేహితుడై ఉండాలి. రవితేజ నాకు మంచి ఫ్రెండ్ కాబట్టి ఆ సినిమా అంత బాగా వచ్చింది. నేను ఏ హీరోతో చేసినా వాళ్లు నాకు స్నేహితులు అవుతారు. అలాంటి రిలేషన్ ఉన్నప్పుడే సినిమా బాగా వస్తుంది. ప్రస్తుతం చాలామంది టాలెంటెడ్ హీరోలు ఉన్నారు. వాళ్లందరూ కామెడీతో అలరిస్తున్నారు. వాళ్లలో ఎవరికైనా దీని సీక్వెల్ సెట్ అవుతుంది. ఒకరి పేరు చెప్పడం కష్టం అని చెప్పారు. 2004 మార్చి 26న విడుదలైన వెంకీ సంచలనం సృష్టించింది. రవితేజ పోషించిన వెంకీ పాత్ర, హీరోయిన్ స్నేహ నటించిన శ్రావణి పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నాయి. హీరో ఫ్రెండ్స్ గ్యాంగ్ అలాగే గజాలాగా బ్రహ్మానందం, బొక్కా సుబ్బారావుగా ఏవీఎస్.. ఇలా ప్రతిఒక్కరూ వారి కామెడీతో అదరగొట్టారు. ముఖ్యంగా ట్రైన్ సీక్వెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికీ ఈ సినిమా దృశ్యాలు సోషల్ మీడియాలో షేర్ అవుతూనే ఉన్నాయి. దీనికి సీక్వెల్ రావాలని ఎంతోమంది కోరుకుంటున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613